డిప్యూటేషన్ రద్దు చేయాలి

సిర్పూర్(టీ), ఫిబ్రవరి 4 : మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న సినీయర్ ఉపాధ్యాయిని కే అరుణారాణికి ఇచ్చిన అక్రమ డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని పీఆర్టీయూ టీఎస్ మండ లాధ్యక్షుడు మేడి సత్యనారాయణ ఆదివారం పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలకేంద్రం లోని ఎంపీపీఎస్ బాలికల పాఠశా లలో 92 మంది విద్యార్థులకు ఐదు గురు ఉపాధ్యాయుల అవసరం ఉండగా, కేవలం నలుగురు విద్యార్థు లతో పాఠశాల నడుస్తున్నది. ఇప్పటికే అరకోరా ఉపాధ్యాయులతో పాఠశాల నడుస్తుంటే ఉన్న నలుగురు ఉపాధ్యా యుల్లో ఒకరిని డీఈవో కార్యాలయం నుంచి అక్రమ డిప్యూటేషన్‌పై యూపీ ఎస్ లక్ష్మీపూర్ పాఠశాలకు పంపడం అక్రమమనీ పీఆర్టీయూ టీఎస్ మండ లశాఖ ఆరోపించింది. యూపీఎస్ లక్ష్మీపూర్ పాఠశాలలో 84 మంది విద్యార్థులకు ఐదుగురు ఉపాధ్యాయు లుండగా, మరోక ఉపాధ్యాయిని పంపడం అంటే అక్రమాలకు తావు తీస్తుందని ఆరోపించారు. ఈ విష యంపై ఇప్పటికే డీఈవోకు చెప్పినప్ప టికీ ఏలాంటి పురోగతి లేదన్నారు. ఇప్పటికైనా అరుణారాణికి ఇచ్చిన అక్రమ డిప్యూటేషన్‌ను రద్దు చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని పీఆర్టీయూ టీఎస్ సిర్పూర్(టీ) మండల నాయకులు కోరారు.

ఈ కేవైసీ చేయించుకోవాలి

తిర్యాణి,ఫిబ్రవరి 4: రేషన్ లబ్ధిదా రులు ఈనెల చివరి తేదీలోగా ఈకేవైసీ చేయించుకోవాలని తహసీల్దార్ ప్రహ్లాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ఈ ప్రక్రి యను చేయించుకోని వారికి రేషన్ దుకాణాల వద్ద డీలర్లు, సేల్స్‌మెన్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. బోగస్ కార్డులను అరికట్టి అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ సరుకులు అందించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలి పారు. ఈ ప్రక్రియను చేయించుకోని వారికి నిత్యావసర సరుకులు అందే అవకాశం లేదన్నారు. ఈ అవకాశాన్ని రేషన్ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

తెలుగులో ఉచిత ఖుర్ఆన్ కొరకు
ఫోన్ చేయండి
1800 572 3000
సమస్యలన్నిటికీ పరిష్కారం దైవసందేశం ద్వారానే సాధ్యం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

పాంచి ఉన్న ముప్పు..!

- ప్రమాదకరంగా మూలమలుపులు
- సూచిక బోర్డులు ఏర్పాటు చేయని అధికారులు
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు

కనర్‌గాం మధ్య రోడ్డులోని మలుపు

వాంకిడి, ఫిబ్రవరి 4:మండలంలో పలు గ్రామాలకు వెళ్లే రోడ్లపై మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఫలితంగా వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఖమాన, కనర్‌గాం, సరాండీ, పెద్ద పుల్లార, కోమటిగూడ, నార్లాపూర్, చిచ్చుపల్లి, పాటాగూడ, లక్ష్మీపూర్ తదితర గ్రామాల రహదారు లపై మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. వాహనదారులు దగ్గరకు వస్తే కానీ అక్కడ మలుపు ఉన్న సంగతి తెలియడం లేదు. కాగా, గతంలో ఏర్పాటు చేసిన బోర్డులపై పాడైపోయాయి. అక్ష రాలు సరిగా కనిపించడం లేదు. దీంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళ భారీ వాహనాల రాకపోకల సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

అతి వేగాన్ని అదుపు చేయాలి..

గ్రామీణ ప్రాంతాల రోడ్లపై అతివేగాన్ని కంట్రోల్ చేయాలి. అలా అయితేనే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది. భారీ వాహనాలు రాత్రి వేళల్లో ఇష్టానుసా రంగా నడుస్తున్నాయి. మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు సరిగ్గా ఏర్పాటు చేయాలి. రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్న అధికారులు వీటిపై కూడా శ్రద్ధ పెడితే బాగుంటుంది. సూచిక బోర్డులు చేస్తే ప్రమాదాలు కొంతైనా తగ్గే అవ కాశం ఉంటుంది.

-నానయ్య, ఖమాన

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు, స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. ఇవి లేకనే ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయి. కొంత మంది వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపడంతో ప్రమాదాలు ఎక్కువవుతున్నాయి. దీంతో పాటు అధికారులు కూడా ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి. మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

- సోనేరావ్, కోపగూడ

ప్రశాంతంగా గురుకుల సీవోఈ ప్రవేశ పరీక్ష

గురుకుల బాలుర పాఠశాలలో సీవోఈ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

సిర్పూర్(టీ), జనవరి 4 : సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన సీవోఈ (సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ) ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలోని గురుకుల బాలుర పాఠశాలలో 528 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 519 మంది విద్యార్థులు హాజరయ్యారు. రెబ్బెన గురుకుల పాఠశాలలో 273 మంది విద్యార్థులకు 266 మంది, సిర్పూర్(టీ) బాలుర గురుకుల పాఠశాలలో 347 మంది విద్యార్థులకు 338 మంది విద్యార్థులు, సిర్పూర్(టీ) గురుకుల బాలికల పాఠశా లలో 347 మంది విద్యార్థులకు 338 మంది హాజరైనట్లు గురుకుల విద్యాలయాల జిల్లా కో ఆర్డినేటర్ పోలొజు బాలరాజు పేర్కొన్నారు. 4 పరీక్షా కేంద్రాల్లో 1,495 మంది విద్యార్థులకు 1,461 మంది విద్యా ర్థులు హాజరుకాగా, 34 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేం ద్రాలను ప్రత్యేకాధికారి ప్రశాంతి పరిశీలించారు.

132 కేవీ విద్యుత్ లైన్ కోసం సర్వే..

కౌటాల, జనవరి 4: మండలంలోని తలోడి గ్రామ శివారులోని చింతలపాటి వద్ద నిర్మిస్తున్న 132 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కాగా ఈ సబ్‌స్టేషన్‌కు టవర్ లైన్ ద్వారా విద్యుత్ సరఫరా జరగాల్సి ఉండగా ఈస్‌గాం సబ్‌స్టేషన్ నుంచి సరఫరా తీసుకోనున్నారు. దాని కోసం ఈస్‌గాం నుంచి సిర్పూర్, లోనవెల్లి, డోరపెల్లి, కనికి, కోయగూడ (జి) మీదుగా చింతలపాటి వరకు టవర్ లైన్ నిర్మాణ పనుల కోసం సర్వే చేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈస్‌గాం నుంచి కౌటాల వరకు 33 కేవీ విద్యుత్‌లైన్ అటవీ ప్రాంతం గుండా ఉండగా వర్షకాలం నిత్యం సరఫరాలో అంతరాయం కలుగుతుంది. దానికి భిన్నంగా 132 కేవీ విద్యుత్ టవర్ లైన్ మాత్రం ఎక్కడ అటవీ ప్రాంతం అడ్డురాకుండా ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు సర్వేలు చేస్తున్నారు. అందులో భాగంగానే ఆదివారం కోనేరు కాలనీ, డోర్‌పెల్లి గ్రామాల మధ్య అధికారులు సర్వే చేశారు. ఈ పనులు త్వరలో పూర్తి అయితే సిర్పూర్, కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూర్ మండలాలకు ఉన్న కరెంట్ కష్టాలు తీరునున్నాయి. ఈ పనులు వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

132 కేవీ విద్యుత్ లైన్ కోసం సర్వే చేస్తున్న సిబ్బంది

నేడు శ్రీ లక్ష్మీగణపతి దేవాలయ వార్షికోత్సవం

శ్రీలక్ష్మీ గణపతి ఆలయం

తిర్యాణి, ఫిబ్రవరి 4: మండలకేంద్రం లోని శ్రీ లక్ష్మీగణ పతి ఆలయ ఏడో వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వ హించనున్నట్లు దేవాలయ కమిటీ కార్యనిర్వాహకులు తెలిపారు. ఉదయం 7 గంటలకు మహరుద్రాభిషేకం, ఆలయ పూజ, 08.25 గంటలకు గణపతి, గౌరీ నవగ్రహ అష్టదిక్పాలక, పంచలోయపాలక పూజ, 10.30 గంటలకు కుంకుమార్చన, హోమ కార్య క్రమం, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేటి నుంచి పావనమడుగు వద్ద జాతర

తిర్యాణి,అక్టోబర్ 4: మండలంలోని గడలపల్లి పంచాయతీ పరిధిలోని పావనమడుగు గంగా పుణ్యక్షేత్రం వద్ద జరుగనున్న జాతర, శ్రీ పాహండి కుపర్ లింగో పూజా మహోత్సవాన్ని విజయవంతం చేయాలని రాజ్‌గోండ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు,కార్యనిర్వాహణ కమిటీ చైర్మన్ మడావి గుణవంతరావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. నేటి నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు ఆటల పోటీలను కూడా నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాలకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో పాటు జిల్లా ఉన్నతాధికారులు హాజరుకానున్నారని, జిల్లాలోని ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజ యవంతం చేయాలని కోరారు.

మహంకాళి ఆలయంలో పూజలు

ఆలయంలో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

రెబ్బెన, ఫిబ్రవరి 4 : ఇందిరానగర్‌లో కనకదుర్గాదేవీ స్వయం భూ మహం కాళి ఆలయంలో ఆదివారం భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ఓడి బియ్యం, నైవేద్యాలు సమర్పించడంతో పాటు పుట్టు వెంట్రుకలు సమర్పించుకున్నారు. ఆలయ అర్చకుడు దేవర వినోద్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్నదానం ఏర్పాటు చేశారు.

విద్యుత్ బకాయిలు చెల్లించాలి

తిర్యాణి, ఫిబ్రవరి 4: మండలంలోని విద్యుత్ వినియోగదారులు సకా లంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సహకరించాలని ఏఈ కవిత ఆదివారం ప్రకటనలో కోరారు. పెండింగ్‌లో ఉన్న పాత బకాయిలను ప్రతి ఒక్కరూ చెల్లించాల్సిందేనన్నారు. బిల్లుల సేకరణ కోసం మండల వ్యాప్తంగా సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించి సంస్థకు సహకరించడంతో పాటు అధిక వడ్డీ నుంచి విముక్తి పొందా లనికోరారు. సకాలంలో చెల్లించకుంటే సరాఫరా నిలిపివేస్తామని చెప్పారు. గ్రామాల్లో విద్యుత్ అంతరా యం ఉంటే, తమ దృష్టికి తేవాలని కోరారు.

మూడు దుకాణాల్లో చోరీ

వాంకిడి,ఫిబ్రవరి 4: మండల కేంద్రంలోని మూడు కిరాణా దుకాణాల్లో శనివారం అర్ధ రాత్రి చోరీ జరిగింది. ఆదివారం వేకువజా మున ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దుకాణ యజమానులు రోజులాగే ఉదయం దుకాణాలు ఓపెన్ చేసేందుకు రాగా, షటర్ తాళాలు పగలగొట్టి ఉన్నాయి. కాగా, మూడు దుకాణాల్లో కలిపి సుమారు రూ. 39,600 చోరీకి గురైందని దుకాణల నిర్వాహకులు తెలిపారు.ఈ విషయాన్ని గమనించిన దుకా ణల బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్ వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని సీసీ పుటేజ్ ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సింగరేణిలో రాజకీయ జోక్యం తగదు

కాసిపేట, ఫిబ్రవరి 4 : సింగరేణిలో రాజ కీయ జోక్యం తగదని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, బ్రాంచ్ ఉపాధ్య క్షుడు బియ్యా ల వెంకటస్వామి, సహాయ కార్యదర్శి దాసరి తిరుపతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరే ణిలో కారుణ్య నియామకాల ద్వారా తండ్రులు అన్‌ఫిట్ అయి కొడుకులు, కూతుళ్లు, అల్లుళ్లు ఫిట్టై పెండింగ్‌లో ఉన్న సుమారు 400 మంది డిపెండింగ్ ఉద్యోగా లను పెండింగ్‌లో పెట్టినట్లు తెలిపారు. ఏరియా జీఎం కార్యాలయాల వద్ద ఇచ్చే ఉద్యోగ నియామక పత్రాలను యాజ మాన్యం, గుర్తింపు కార్మిక సం ఘం కలిసి ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ జోక్యంతో వీరిని హైదరాబాద్ పిలి పించి ఉద్యోగాలను కల్పించి ఇచ్చినట్లుగా మంత్రుల చేతుల మీదుగా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఇప్పటి కైనా యాజమాన్యం స్పందించి వెంటనే నియామక ప త్రా లు అందించాలని డిమాండ్ చేశారు.

బీఎంఎస్‌లో చేరిన ఐఎన్‌టీయూసీ నాయకులు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 4: శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన ఐఎన్‌టీయూసీ నాయ కులు ఆదివారం బీఎంఎస్‌లో చేరారు. ఐఎ న్‌టీయూసీ నాయకులు చాట్ల అశోక్, కట్ట ఈశ్వరాచారి బీఎంఎస్ భవన్‌లో ఉపాధ్య క్షుడు వీ. కృష్ణారెడ్డి, కార్యదర్శి పీ.మాధవ నాయక్ సమక్షంలో బీఎంఎస్‌లో చేరారు.

జై జంగో జై లింగో దీక్షలు..

పూజలు చేస్తున్న జంగుబాయి దీక్షాపరులు

తిర్యాణి, ఫిబ్రవరి 4 : పుష్యమాసాన్ని పురస్కరించుకొని గిన్నెధరి, మంగీ, తిర్యాణి, కౌతగాం, పంగిడిమాధర, గడలపల్లి, లక్ష్మీపూర్ గ్రామాల్లోని 200 మందికి పైగా గిరిజనులు 30 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో జై జంగో జై లింగో దీక్షలను చేపట్టారు. పెద్దలే కాకుండా యువకులు, మహిళలు జంగుబాయి పేరిట ఈ దీక్షలను కొనసాగిస్తూ ఆధ్యా త్మికమార్గంలో పయనిస్తున్నారు. ఆది వారం లక్ష్మింపూర్‌లో జంగుబాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి వివిధ రకాల నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో గురుస్వామి నైతం మాధవరావు మహారాజ్, తదితరులు పాల్గొన్నారు.

చిలుకయ్య దేవుడి ఊరేగింపు

చిలుకయ్య దేవున్ని గంగ స్నానానికి తీసుకెళ్తున్న భక్తులు

దహెగాం,జనవరి 4: మండలంలోని అయినం పంచాయతీ పరిధిలోని చిన్న అయినం గ్రామంలో ఆదివారం చిలు కయ్య దేవుడి ఊరేగింపు నిర్వహిం చారు. దేవుడి ఉత్సహ విగ్రహంతో పాటు జెండాలతో గ్రామంలో ఆటాపాట నిర్వహిస్తూ ఊరేగింపు చేశారు. అనం తరం గంగ స్నానం కోసం గ్రామ సమీ పంలోని జీవనది అయిన పెద్దవాగుకు తీసుకెళ్లి సంప్రదాయ పద్ధతిలో గంగ స్నానం నిర్వహించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. సోమవారం గ్రామంలో ఆలయం వద్ద బోనాల వేడుకలు నిర్వ హించనున్నట్లు తెలిపారు.

6న ఈస్‌గాం జాతరకు వేలం

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 4 మండలం లోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి ఆలయం లో మహాశివరాత్రిని పురస్క రించుకుని మార్చి 7నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించే మహాశివరాత్రి జాతరకు ఈనెల 6న ఉదయం 11 గంటలకు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వేణు గోపాల్ గుప్త పేర్కొన్నారు. టెంకాయల విక్రయం, తై బజార్ నిర్వహణ, కొబ్బరి మొక్కల పోగు చేయుటకు, ప్రసాదం, పాలు, పత్రి విక్రయం,వాహనాల పార్కిం గ్ నిర్వహణ కోసం హక్కు పొందేందుకు వేలంలో పాల్గొనాలని సూచించారు. పూర్తి వివరాలకు సెల్ నెం. 9866517353, 9618307962లను సంప్రదించాలని వారు ఈవో కోరారు.

'ఎత్తు బంగారం' మొక్కుల సందడి

గోలేటిలో నిలువెత్తు బెల్లం తలపై పెట్టుకొని వెళ్తున్న భక్తులు

రెబ్బెన, ఫిబ్రవరి 4 : మేడారం సమ్మక్క– సారలమ్మ జాతర జరుగనున్న నేపథ్యంలో గ్రామాల్లో సమ్మక్కల సందడి కనబడుతుంది. పలు గ్రామాల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో నిలువెత్తు బంగారం(బెల్లం) తూకం వేసి పలువురికి పంచిపెట్టారు. ఇండ్లలో పండి వంటలు తయారు చేసి ఇరుగు పొరుగు వారిని పిలిచి విందు ఏర్పాటు చేస్తున్నారు.

చెరువులో చేపల వేట

కౌటాల, జనవరి 4: ముత్తంపేటలోని చెరువులో ఆదివారం గ్రామస్తులు చేపలు పట్టారు. చెరువులో నీరు తగ్గుముఖం పట్టడంతో ఈ ఏడాది చేప పిల్లలు వేయలేదు. గతంలో ఉన్న చేపలు, వర్షానికి వచ్చి ఉన్నాయి. చెరువులోని నీరు తగ్గడంతో ఆదివారం గ్రామస్తులు తమ వద్ద ఉన్న వలలతో

చెరువులో చిన్నారుల సందడి

ముత్తంపేటలోని చెరువులో చేపలు పడుతున్న గ్రామస్తులు

చేపలు పట్టారు. పెద్దలు చేపలు పడుతుండగా వారి పిల్లలు ఆ నీటిలో సరదాగా చేప పిల్లలను పడుతు ఆడుతూ గడి పారు. ఒక్కొక్కరు చిన్నవి పెద్దవి కలిపి దాదాపు 3 నుంచి 7 కిలోల వరకు చేపలు పట్టారు. పట్టిన చేపలను వారి కుటుంబ సభ్యులు, బంధువులకు పంచిపెట్టారు.

రేపు బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక విస్తృతస్థాయి సమావేశం

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 4 : జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఈ నెల 6వ తేదీన ఉదయం 10 గంటలకు పార్ల మెంట్ ఎన్నికల సన్నాహక విస్తృతస్థాయి సమావేశం నిర్వహించ నున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవ రావ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హాజవుతు న్నందున నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీపీలు, సింగిల్‌విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీ, కోఆప్షన్, వార్డు సభ్యులు, గ్రామ కమిటీ, యువజన అధ్యక్షులు, యువ నాయకులు, మహిళా నాయకులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

సీఐటీయూ బహిరంగ సభను విజయవంతం చేయండి

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

బెజ్జూర్, ఫిబ్రవరి 4 : ఈ నెల 16న దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా ఈనెల 11న కాగజ్‌గర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించ నున్న బహిరంగసభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేధికలో నిర్వహించిన జన రల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్య లను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖ విధానా లకు వ్యతిరేకంగా నిరసనలో భాగంగా దేశ వ్యాప్తంగా సమ్మె నిర్వ హిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్మికుల భవిష్యత్తు, భద్రత, సమాన పనికి సమాన వేతనాలు తదితర అంశాలపై మోడీ ప్రభు త్వాన్ని నిలదీసేలా ఎలాంటి చర్యలు చేపట్టాలో సమ్మెను జయ ప్రదం చేయడానికి విధి విధానాలను ఎలా ముందుకు తీసుకె ళ్లాలో చర్చలు జరుగనున్నాయన్నారు. అందుకు మండలంలోని కార్మిక సోదరులంతా అధిక సంఖ్యలో హాజరై సభను విజయ వంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెలిశాల కృష్ణమాచారి, అంగ న్‌వాడీ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

జనక్ ప్రసాద్‌ను కలిసిన ఏరియా నాయకులు

రెబ్బెన, ఫిబ్రవరి 4 :ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసా ద్‌ను మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఐఎన్‌టీయూసీ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్, సీనియర్ నాయకుడు సంగెం ప్రకాశ్‌రావు తెలిపారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి ఓసీపీ ప్రారంభం కోసం ప్రభుత్వంతో మాట్లాడి త్వరగా ప్రారం భమయ్యే విధంగా కృషి చేయాలని కోరినట్లు వారు పేర్కొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కరాటేలో గెలుపొందిన విద్యార్థులు

రెబ్బెన, ఫిబ్రవరి 4 : బెల్లంపల్లిలోని పద్మశాలీ భవన్‌లో ఆదివారం నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గంగాపూర్ హైస్కూ ల్‌కు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు కరాటే మాస్టర్ చాపిడి కుమార్ తెలిపారు. కట విభా గంలో రాంచరణ్ గోల్డ్ మెడల్, కిరణ్మయి సిల్వర్, సంజయ్ సిల్వర్, అఖిల్ బ్రాంజ్, సాయిమోక్ష సిల్వర్ మెడల్ సాధించారు. వారిని పలువురు అభినందించారు.

చదువుపై అశ్రద్ధ వద్దు

- ఇంటికెళ్లి విద్యార్థిని బడికి తీసుకొచ్చిన ప్రిన్సిపాల్

విద్యార్థితో ప్రిన్సిపాల్ సురేశ్

ఆసిఫాబాద్ టౌన్,ఫిబ్రవరి4: గత కొద్ది రోజులుగా పాఠశాలకు హాజరుకాకుండా ఇంట్లోనే ఉంటున్న ఓ విద్యార్థిని స్థానిక పీటీజీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్వయంగా ఇంటికెళ్లి తీసుకొ చ్చాడు. గురుకులంలో పదో తరగతి చదువుతున్న వంశీది మండ లంలోని రౌట సంకేపల్లి గ్రామం. సంక్రాంతి సెలవులకు ఇంటి కెళ్లి, తిరిగి రాలేదు. దీంతో ఆదివారం ప్రిన్సిపాల్ సురేశ్ విద్యార్థి గ్రామానికి వెళ్లాడు. అతడి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి గురు కుల పాఠశాలకు తీసుకొచ్చాడు. చదువును అశ్రద్ధ చేయవద్దని, పిల్లల బంగారు భవిష్యత్ కు అదే బాటలు వేస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు నచ్చజెప్పుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుడు ఓంకార్ కృష్ణ ఉన్నారు.

సాకేరకు చేరుకున్న మెస్రం వంశీయులు

వెదురు బుట్టల వద్ద పూజలు చేస్తున్న మహిళలు

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 4: దోడంద గ్రామం నుంచి మెస్రం వంశీ యులు గంగాజలం ఝరితో ఆదివారం రాత్రి ఉట్నూర్ మండలం సాకేర గ్రామానికి చేరుకున్నారు. గ్రామ పోలిమేరలో గంగాజలం ఝరిని భద్రపర్చి ప్రత్యేక పూజలు చేసి కుటుంబ సమేతంగా మొక్కుకున్నారు. సాకేరకు కుటుంబ సమేతంగా చేరుకున్న మెస్రం వంశీయులు సంప్రదాయ వాయిద్యాలు వాయిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచే నాగోబా దేవతను దర్శిం చుకున్నారు. వరుసగా పెట్టిన వెదురు బుట్టల వద్ద మహిళలు దీపాలు వెలిగించారు. అనంతరం ఎడ్లబండ్ల వద్దనే ప్రత్యేక గుడా రాలు ఏర్పాటు చేసుకొని రాత్రి అక్కడే బస చేశారు. సోమవారం ఉదయం సాకేర నుంచి మండల కేంద్రంలోని ఇంద్రాదేవి ఆల యానికి చేరుకోనున్నట్లు మెస్రం వంశీయులు పేర్కొన్నారు. కార్య క్రమంలో కటోడ మెస్రం కోసు, కోసేరావ్ కటోడ, నాయిక్‌వాడి మెస్రం ధర్ము, మెస్రం వంశీయులు గణపతి, చిత్రు, మారుతి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.